విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం, 17 ఆగస్టు 2025 | 8 పేజీలు

పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి, పుల్లంపేట మండలాలకు చెందిన వారికి మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ చెక్‌లను తీసుకుని స్వయంగా భాదితుల నివాసాలకు వెళ్లి అప్యాయంగా పలకరించి చెక్‌లను అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు. ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేటకు చెందిన ఎడగొట్టి దుర్గమ్మకు 1,57,260 రూపాయలు, చిన్న ఓరంపాడు కు చెందిన చెరుకూరి రమణయ్య నాయుడుకు 1,23,041 రూపాయలు, ఓబులవారిపల్లికి చెందిన టంగుటూరి చిన్నారప్పగారి పాపిరెడ్డికి 30,276 రూపాయలు,వై కోట గ్రామానికి చెందిన అంకేపల్లి సత్యనారాయణకు 83,834 రూపాయలు, పుల్లంపేట మండలంలోని బావికాడపల్లి పచ్చవారిపల్లికి చెందిన కామినేని లక్ష్మయ్యకు 1,18,285 రూపాయలు, అన్నాసముద్రం పంచాయతీలోని పుల్లారెడ్డిపల్లికి చెందిన అడిమూలం లక్ష్మీదేవికి 26,218 రూపాయలు, కొమ్మనవారిపల్లి పంచాయితీలోని చొప్పావారిపల్లికి చెందిన పోలి నాగమ్మకు 90,266 రూపాయలు, కేతరాజుపల్లికి చెందిన సుబ్బలక్ష్మమ్మకు 1,50,000రూపాయలు చెక్‌లను అందజేశారు.

వేడుకగా శ్రీకృష్ణజన్మాష్టమి

మహోత్సవం

- అలంరించిన చిన్నికృష్ణులు, గోపికలు
- ఆకట్టుకున్న ఉట్లోత్సవం
- ఉదయం నుంచి ప్రత్యేక పూజలు
- పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర-కడప వైటీయూ: అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్) కడప శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడప నగరం భాగ్యనగర్ కాలనీ అష్టలక్ష్మి కళ్యాణమండపంలో శనివారం ఉదయం 5గంటలకు స్వామివారికి మంగళహారతితో వేడుకలు ప్రారంభమయ్యాయి.

..మిగతా 2లో

ఇటీవల కాలంలో వస్తున్న ఆహార అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవితం కారణంగా.. శరీరంలోని కొన్ని అవయవాలకు వైద్యం చికిత్సలు చేసేందుకు కొంతమంది వైద్యులు కొన్ని వ్యాధులకు చికిత్స చేసేందుకు "స్పెషలిస్టులుగా" పేరు పొందారు. ప్రతి ఆదివారం రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ కు వివిధ రకాల వ్యాధులకు వైద్య సేవలు అందించేందుకు స్పెషలిస్టులుగా వస్తుంటారు. వీరి దగ్గర వైద్యం చేసుకునేందుకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలు ఉదయాన్నే టోకెన్లు తీసుకోవడానికి ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. కడప, తిరుపతి తదితర ప్రాంతాల నుండి వచ్చిన స్పెషలిస్టులు మందులు, పరీక్షల పేరుతో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు రోగుల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా హాస్పిటల్లో ఉన్నటువంటి ఫార్మసీలలో మందుల అమ్మకాలలో ఒక ప్రత్యేకమైన పద్ధతి అవలంబిస్తున్నట్లు సమాచారం. అదే పి.సి.డి. కంపెనీలు తయారు చేసే మందుల విక్రయాలు. వైద్యరంగంలో పేరుపొందిన అన్ని కంపెనీలతో సమానంగా.. ఔషధాల తయారీకి అనుమతులు పొందిన కొన్ని కంపెనీలు.. తాము తయారుచేసిన ఔషధాలను అమ్ముకునేందుకు అవలంబిస్తున్న అనైతిక విధానాలు రోగులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ప్రైవేట్ వైద్యశాలపై చర్యలు చేపట్టవలసిన జిల్లా వైద్యశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు రోగులపై అదనంగా భారం వేస్తున్నట్లు తెలుస్తోంది.



విశాలాంధ్ర-రాజంపేట

ప్రత్యేక వైద్యుల నయా దోపిడీ

- పరీక్షలు, మందుల పేరుతో రోగులపై అదనపు భారం
- తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న సామాన్య ప్రజానీకం
- చర్యలు చేపట్టని జిల్లా అధికార యంత్రాంగం
- కనిపించని డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ అధికారులు

రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవల ఖర్చులు సామాన్య ప్రజలు భరించలేని స్థాయిలో పెరుగుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. కన్సల్టేషన్ చార్జీలు, ఎక్స్ రే, ఈసీజీ, ఎమ్మారై వంటి రోగ నిర్ధారణ పరీక్షలతో పాటు సాధారణ రక్త పరీక్షలు సైతం ఆయా ఆసుపత్రుల్లో వైద్యులు సూచించిన చోట మాత్రమే చేయించాలని రోగులకు, రోగులు బంధువులను వైద్యులు సూచిస్తున్నారు. వీరు చెప్పిన కేంద్రాలలో ఆయా పరీక్షల ధరలు రోగుల బంధువుల్లో ఆందోళన పెంచుతున్నాయి. వాస్తవానికి వైద్యులు సూచిస్తున్న రక్త పరీక్షా కేంద్రాలు గాని, ఇతర పరీక్షల కోసం రోగులను పంపుతున్న వ్యాధి నిర్ధారణ కేంద్రాలు కానీ పూర్తిస్థాయి అత్యాధునిక వసతులు ఉన్నవి కావు. అత్యాధునిక వసతులు ఉన్న కేంద్రాలలో సైతం లేని ధరలు.. వైద్యులు సూచిస్తున్న కేంద్రాల్లో మాత్రమే ఉంటున్నాయి. ఇందులో మతలబు ఏమీ లేదు. ఆయా కేంద్రాల నిర్వాహకులు వైద్యులకు పరీక్షలు చేయించుకున్న వారు చెల్లించిన మొత్తంలో 60 నుంచి 70శాతం వైద్యులకు చెల్లిస్తుంటారు. ఇటువంటి విధానం చట్టపరంగా నేరమని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ వైద్యులు తమ స్వలాభం కోసం ఇటువంటి అనైతిక విధానాలకు పాల్పడుతున్నారు.

..మిగతా 2లో

ప్రజాస్వామ్యం గురించి

మాట్లాడే అర్హత రాచమల్లుకు లేదు

- డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి లేదని టీడీపీ మాజీ నియోజికవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం టీ.బీ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికలలో రాచమల్లుకు రాజకీయ సమాధి చేశారని అయినా ఆయనకు పొగరు తగ్గలేదన్నారు. ప్రొద్దుటూరులోనే చెల్లని రూపాయి రాచమల్లు అలాంటిది పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలలో ఎలా చెల్లుతారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11సీట్లకే ప్రజలు పరిమితం చేశారంటే గత వైసీపీ 5సంవత్సరాల పాలనలో జరిగిన అవినీతి అక్రమాలే నిదర్శణం అన్నారు. 2024 ఎన్నికలలో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని అంటున్న రాచమల్లు 2019లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరగలేదా అలా జరగకపోతే వైసీపీకి 151సీట్లు ఎలా వస్తాయని సూటిగా ప్రశ్నించారు. పులివెందులలానే అక్కడి ప్రజలు వైఎస్ జగన్‌ను

..మిగతా 2లో

అన్ని ప్రాంతాలకు

ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా ఏ సర్వీసు బస్సులో అయిన మహిళలు ప్రయాణించవచ్చని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు మాటమార్చి కేవలం మూడు సర్వీసులకే ఉచిత బస్సును అందుబాటులోకి తీసుకొని రావడం మహిళలను మోసం చేయడమే అన్నారు. కేవలం పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటుచేయడం దారుణం అన్నారు. అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, ఇంద్ర బస్సులలో ఉచిత సౌకర్యం ఎందుకు కల్పించలేదన్నారు. ప్రొద్దుటూరులో 143సర్వీసు బస్సులుండగా కేవలం 6బస్సులకే ఉచిత సర్వీసు ఏర్పాటుచేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రొద్దుటూరులో లక్షా 25వేల మంది మహిళలు ఉన్నారని వారందరికి కేవలం

..మిగతా 2లో

కేవలం అధికారులు మాత్రమే

ప్రజా సేవకులు కాదు

- టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కేవలం అధికారులు మాత్రమే ప్రజా సేవకులు కాదని ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా ప్రజా సేవకులు అన్న విషయం రెవిన్యూ సంఘం వైస్సార్ కడప జిల్లా సంఘం గుర్తించాలనీ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అక్కడ జరిగేది అధికారుల గెట్ టు గెదర్ (అధికారుల వీడ్కోలు, లేదా వారి కుటుంబ శుభ కార్యం)

..మిగతా 2లో

అన్ని ప్రాంతాలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

మొదటి పేజీ తరువాయి

5రూపాయలలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇది మహిళలు గమనించాల న్నారు. రాష్ట్రంలో పేదలే ఎక్కువ శాతం ఉన్నారని, వారందరికి మేలు జరగాలంటే అన్ని సర్వీసులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రశంసాపత్రం అందుకున్న ఎంపీహెచ్ఏ

విశాలాంధ్ర-నందలూరు: నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని అరవపల్లె సబ్సెంటర్ లో ఎంపీహెచ్ఏ సుచి అమృత వాణి అందించిన సేవలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ 'అట్ హోమ్' కార్యక్రమానికి ఆహ్వానించి ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాను సెలెక్ట్ అవడం ఎంఎస్ డా. శరత్ కమల్, డా. కార్తీక్ మొత్తం సిబ్బంది యొక్క సహకారం అని ఈ గౌరవం మొత్తం నందలూరు ఎ హెచ్‌సికీ చెందుతుంది అని ఆవిడ ఆనందం వ్యక్తం చేసారు. అలాగే పీహెచ్‌సీలో ఎంపీహెచ్ఈఓగా మధు సూదన్ రెడ్డికి నందలూరు మండల పరిధి లోని ప్రజలకు విశిష్టంగా ఆరోగ్య సేవలు అందించినందు కు అన్నమయ్య జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య చేతుల మీదుగా ప్రశంషా పత్రము అందుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఇలా మన నందలూరు పీహెచ్‌సీ సిబ్బందిని జిల్లా అధికారులు రాష్ట్ర గవర్నర్ సన్మానించడం తమకెంతో ఆనందంగా ఉందని అలాగే తమ సేవలు ప్రజలకు మరింత మెండుగా అందిస్తామని వైద్యాధికారులు, సిబ్బంది తెలిపారు.

వేడుకగా శ్రీకృష్ణజన్మాష్టమి మహోత్సవం

మొదటి పేజీ తరువాయి

బలరామకృష్ణులు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు మాధవ దర్శన్ దాస్ ప్రభు ఆధ్వర్యంలో మహామంత్రధ్యానం, దర్శనహారతి, శ్రీమద్భాగవతం, గోపూజ, కలిశాభిషేకం, భోగహారతి నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పలువురు చిన్నారులు చిన్నికృష్ణుడి వేషధారణలో వేణుగానం, నెమలి ఈకలు ఆభరణాలుగా ధరించి వేడుకల్లో సందడి చేయగా, అమ్మాయిలు గోపికమ్మల వేషధారణలో అలరించారు. సాయంత్రం 4గంటలకు ఉట్టికొట్టే కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. సాయంత్రం భరతనాట్యం, హరికథ, మహాశంఖాభిషేకం, 108వంటకాల భోగనివేదన, శ్రీకృష్ణ కథామృతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ సంస్థ ముఖ్య ప్రతినిధులు మాధవ దర్శన్ దాస్ ప్రభు, ఆర్గనైజర్ సీతాలోకేష్ ప్రభులు భక్తులకు శ్రీకృష్ణాష్టమి విశిష్టత, శ్రీకృష్ణతత్వం గురించి వివరించారు. కార్యక్రమం ఆద్యంతం హరేకృష్ణ హరేకృష్ణ భజన కొనసాగింది. వేడుకలకు విచ్చేసిన భక్తులందరికీ నిర్వాహకులు శ్రీకృష్ణ దివ్యప్రసాదాన్ని అందజేశారు. వేషధారణల్లో విచ్చేసిన చిన్నారులకు సర్టిఫికెట్లు, ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రశేఖర్ ప్రభు, బాలాజీ ప్రభు, శివప్రభు, గురుప్రసాద్ (చిట్టి) తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్యుల నయా దోపిడీ.!

మొదటి పేజీ తరువాయి

ఒక వైద్యుడు రోగికి సూచించిన పరీక్షలను రోగి ఇష్టం మేరకు ఎక్కడైనా చేయించు కోవచ్చునని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పలు సందర్భాల్లో ఆదేశాలు ఇచ్చింది.రోగి తనకిష్టమైన చోట పరీక్షలు చేయించుకునే అవకాశం, స్వేచ్ఛ ఉన్నాయనే విషయం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఈ అంశం అందరికీ తెలియాలంటే ప్రతి ఆసుపత్రిలోనూ రోగులకు, రోగి బంధువుల కు కనిపించేలా ప్రతి ఆసుపత్రిలో ఒక బోర్డు ను ఉంచాలని వైద్య, ఆరోగ్యశాఖ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడమ్చు. కానీ... వాళ్ళు ఆ పని చేయరు. ఎందుకు చేయరు అంటే.. సహేతుకమైన సమాధానం చెప్పరు. సాధారణంగా నగరంలోని వైద్యులు కన్సల్టేషన్ ఫీజు పేరుతో తీసుకుని మొత్తం కంటే.. ఒక రోగికి రోగ నిర్ధారణ పరీక్షలు చేయించడం ద్వారా వచ్చే కమిషన్లు ఎక్కువ. ఆసుపత్రులు దోపిడీ ఇంతటితో ఆగదు.. ఎవ్వరూ ఆపలేరు కూడా.. ఇటీవల కాలంలో వైద్య సేవలు విషయంలో వస్తున్న పెను మార్పుల కారణంగా కొన్ని ప్రత్యేకమైన వ్యాధుల చికిత్స కోసం కొంతమంది వైద్యులు తయారయ్యారు. వీరి దోపిడీ రోగ నిర్ధారణ పరీక్షల ద్వా రా వచ్చే కమిషన్లతో పాటు.. ఔషధాల్లో సైతం భారీ దోపిడికి పాల్పడుతున్నట్లు సమాచారం.

వైద్యులకు కాసులు వర్షం కురిపిస్తున్న పిసిడి ఔషధాలు

ఔషధాలలో సాధారణంగా ఫార్మా, జనరిక్ అనే రెండు విధానాలు మాత్రమే ఉంటాయని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ వైద్యుల దోపిడీకి సహాయ పడే ఔషధ తయారీ సంస్థలలో ఇంకో రకం కూడా ఉంది. దీని ని పి.సి.డి. విధానం అంటారు. ఈ కంపెనీలు సాధారణ ఔషధ కంపెనీలతో సమానంగా ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకొని ఔషధాలను తయారు చేస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఉన్న మతలబు ఎవరికీ అర్ధం కాదు. ఈ పీసీడీ కంపెనీలు తయారు చేసే మందుల పరిశ్రమ యజమానులు రాష్ట్రంలోని ఒక ప్రత్యేకమైన వ్యాధికి వైద్యం చేసే వైద్యులతో ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో ఆ తరహా వ్యాధులకు వైద్యం చేసే వైద్యులకు మాత్రమే మందులను అందజేస్తారు. ఔషధాలు రోగి వైద్యం చేయించుకున్న ఆస్పత్రిలో తప్ప మరెక్కడా లభించవు. ధరలు కూడా ఇటువంటి కాంబినేషన్ తో ప్రసిద్ధ కంపెనీలు తయారుచేసే మందులకు ఏమాత్రం తక్కువ ఉండవు. ఇంకా చెప్పాలంటే ఆ మందులలో ఉన్న మూల పదార్థాలు సరైన ప్రమాణాలలో ఉన్నాయో లేదో కూడా తెలియదు. అయినా సరే రోగి ఎక్కువ ధర పెట్టి ఆ మందులే కొనాలి తప్పితే... అతనికి వేరే ఆప్షన్ ఉండదు. ఉదాహరణకు షుగర్ వ్యాధికి వైద్యం చేసే ఒక వైద్యుడు ఆసుపత్రితో అనుబంధంగా ఒక ఫార్మసీ కూడా ఉంటుంది. కొన్ని పీసీడీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని తయారు చేయించిన మందులు మాత్రమే అక్కడ లభిస్తాయి. అదే పి.సి.డి. కంపెనీ తయారుచేసిన మందులను

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి..

నిజానికి వైద్యులు బ్రాండ్ పేరుతో పాటు ఆ ఔషధంలో ఉన్న మూల పదార్థాలను కూడా ప్రిస్క్రిప్షన్లో అందరికీ అర్థమయ్యే చక్కని చేతిరాతతో రాయాలని, వైద్యులు సూచించిన మందు ఎక్కడైనా లభించేలా, రోగికి ఇష్టమైన చోట కొనుక్కునే అవకాశం ఉండాలని సుప్రీంకోర్టు తీర్పు కూడా ఉంది. ఆ తీర్పు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ విభాగంపై ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాన్య ప్రజలకు వైద్య సేవలో న్యాయం జరిగేందుకు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు కృషి చేయాలని రోగులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

బయటి దుకాణాలలో ఎక్కడా కూడా అందుబాటులో లేకుండా చూసుకుంటారు. ఇటువంటి పీసీడీ కంపెనీలు కుప్పలు, తెప్పలుగా ఉన్నట్లు తెలుస్తోంది.

కనిపించని డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ అధికారులు..

అందరికీ అందుబాటులో ఉంచుతామని ప్రమాణం చేసి... ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొన్ని కంపెనీలు వైద్యులతో అనైతిక ఒప్పందం చేసుకొని రోగులపై ఆర్థిక భారం వేస్తున్న పి.సి.డి. కంపెనీలను నియంత్రించకపోతే ఈ దోపిడీ ఆగే పరిస్థితి లేదు. ధరలను ఆసుపత్రిలోని ఫార్మసీలలో విక్రయిస్తున్న ఔషధాల నాణ్యతను కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ (సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కౌన్సిల్ ఆర్గనైజేషన్) ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సి ఉంది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్-1940 చట్టం నియమ నిబంధనల ప్రకారం అనైతిక విధానాలకు పాల్పడుతున్న పిసిడి కంపెనీలు తయారు చేస్తున్న మందులు అవసరమైన రోగులకు అందుబాటులో ఉండాల్సిన బాధ్యత ఈ సంస్థపై ఉంది. అలాగే ఔషధాల నియంత్రించేందుకు సైతం నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ కూడా కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తూ ఉంటుంది. జాలి, మానవత్వం లేకుండా వివిధ రూపాల్లో రోగులను దోచుకుంటున్న కొంతమంది వైద్యుల అనైతిక ప్రవర్తనపై చర్యలు తీసుకోకుంటే... ఒక సాధారణ మనిషి తనకు వచ్చిన వ్యాధితో కాకుండా... వ్యాధికి చికిత్స చేయించుకునేందుకు చేసిన అప్పులను తలుచుకొని ఆర్థిక సమస్యలతో మరణించే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. నగరంలో కొంతమంది వైద్యులు చేస్తున్న ఈ నయా దోపిడీని అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమాయత్తం కావాలని ప్రజల నుండి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కేవలం అధికారులు మాత్రమే ప్రజా సేవకులు కాదు

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమం కాదు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అయిన రెడ్డప్పగారి మాధవిరెడ్డిని జిల్లా యంత్రాంగం ఇన్వైట్ చేశారు. ఆమేరకు ఎమ్మెల్యే ఆ వేడుకలకు అటెండ్ అయ్యారని తెలిపారు. ఇది ప్రభుత్వ ప్రోగ్రామ్ కాబట్టి ప్రోటోకాల్ ప్రకారం సీట్స్ కేటాయించాలి కేటాయించారు కూడా కాని ఎమ్మెల్యే కి కేటాయించిన సీట్ లో అధికారుల కుటుంబ సభ్యులు కూర్చొని ఎమ్మెల్యే వచ్చాక కూడా ఆమెకు సీట్ ఇవ్వకుండా అవమానించడము ఎంతమేరకు సమంజసమో జిల్లా రెవిన్యూ అధికారుల సంఘం చెప్పాలన్నారు. ప్రోటోకాల్ అమలు చేయాల్సింది డి ఆర్ ఓ అలాంటిది డి ఆర్ ఓ బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించడమే కాకుండా రెస్పెక్టబుల్ ఎమ్మెల్యేని విమర్శిస్తూ ప్రకటన చేయడం క్షమార్హం కాదు ఇది ప్రజాస్వామ్య దేశం కేవలం అధికారులకే హక్కులు ఉండవు ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు హక్కులు ఉంటాయన్నారు. కాబట్టి తప్పులు చేసిన రెవిన్యూ అధికారులో సవరించుకొనే ప్రయత్నం చేయకుండా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అయిన మాధవిరెడ్డి పై తప్పుడు కథనాలతో పత్రికా ప్రకటన ఇవ్వడాన్ని మేము ఖండిస్తూ మేము సైతం హక్కుల ఉల్లంఘన సంబంధించి స్పీకర్‌కి పిర్యాదు చేస్తాము రెవిన్యూ సంఘం తెలుసుకోవలసినది ప్రోటోకాల్ విషయంలో ఒక శాసన సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటే ఎగువ స్థానంలో ఉంటారు అది తెలుసుకొని ప్రవర్తించలన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి

- ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
- సుండుపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత
- నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర-సుండుపల్లి: హెడ్ కానిస్టేబుల్ సాదక్ అలీని సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు వీర నాగయ్య డిమాండ్ శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సుండుపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ర్యాలీని అడ్డుకొని, స్వాతంత్ర సమరయోధుల పేరుతో పాటలు పెట్టుకుని శాంతియుతంగా జరుగుతున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అనుమతులు ఉన్నాయా అని హెడ్ కానిస్టేబుల్ సాదక్ అలీ ప్రశ్నించడం సిగ్గుచేటు అన్నారు. ర్యాలీని అడ్డుకోవడం ఏమిటని వృత్తిరీత్యా ఫోటోలు వీడియోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి విలేకరి ప్రశ్నిస్తే స్టేషన్కు రా నేనేంటో చూపిస్తా అని బెదిరించడం, పాత్రికేయ వృత్తికి ఆటంకం కలిగించడం నేరం అన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఉన్నామా లేదా ఇతర దేశంలో ఉన్నామని ప్రశ్నించారు.ఇలాంటి వ్యక్తుల వలన పోలీసు వ్యవస్థకే చెడ్డ పేరు తెస్తున్నారన్నారు. హెడ్ కానిస్టేబుల్ సాదక్ అలీని వెంటనే పోలీసు ఉన్నత అధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగేశ్వర, మండల ఉపాధ్యక్షుడు గడ్డం నాగలేను, ఎంఎస్పి మండల నాయకులు గొల్లపల్లి నాగరాజు, గడ్డంబాలు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత రాచమల్లుకు లేదు

మొదటి పేజీ తరువాయి

తిరస్కరించి జడ్పీటీసీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారన్నారు. ఎన్నికలలో గెలవడం కాదు ముఖ్యంగా ప్రజలకు అందుబాటులో ఎవరయితే ఉంటారో వారిని ప్రజలు ఆదరిస్తారన్నారు. అందుబాటులో లేని ఎమ్మెల్యే కంటే, అందుబాటులో ఉండే ప్రతిపక్ష నేతకు ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తారన్నారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో అదే జరిగిందన్నారు. ప్రజాస్వామ్యం ఎక్కడ చనిపోయింది. వైసీపీ పాలనలోనే ప్రజాస్వామ్యం పూర్తిగా చనిపోయిందన్నారు. గత మున్సిపల్ ఎన్నికలలో ప్రొద్దుటూరులో టీడీపీ అభ్యర్థులను, నాయకులను కట్టడి చేసి ఆ ఎన్నికలలో విజయం సాధించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ అధికారులు ప్రొద్దుటూరులో పోస్టింగ్ ఇవ్వాలంటే డబ్బు తీసుకోలేదా అని ప్రశ్నించారు. పోలీసులను పోస్ట్‌మేన్‌లా మాట్లాడిన నీకు అదే పోలీసులను అడ్డుపెట్టుకొని అహకారంలో ఉండగా నన్ను అరెస్ట్ చేయించలేదా, అది కూడ అర్ధరాత్రి అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. పులివెందులలో బీటెక్ రవిని, కడప శ్రీనివాసుల రెడ్డి, నన్ను అధికారంలో ఉండగా ఎన్నో ఇబ్బందులకు గురి చేయలేదని ప్రశ్నించారు. టీడీపీలో యాక్టివ్‌గా పనిచేసే వారిని వేధింపులకు గురి చేయలేదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు గడిచిన వైసీపీ వారిని ఏ ఒక్కరిని వేధించలేదని గుర్తు చేశారు. రాచమల్లు నీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల చిట్టా నా దగ్గర ఉందని, పదే పదే సచ్ఛీలునిగా మాట్లాడరాదని విన్నవిస్తున్నామన్నారు. చంద్రబాబు, లోకేష్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదని, ఒకరిని విమర్శించే ముందు మనం ఎలాంటి వారమో తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఆయన హితవు పలికారు.

మాజీ ఎమ్మెల్యే సుధీర్‌కు అనారోగ్యం

- పరామర్శించిన నేతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి అనారోగ్య కారణ లతో స్వగ్రామం నిడిజువ్వి స్వగృహంలో విశ్రా ంతి తీసుకుంటున్న నేపథ్యంలో శనివారం ప లువురు వైసిపి నేతలు పరామర్శించారు. మా జీ డిప్యూటీ సీఎం అంజద్‌భాష, వైసీపీ జిల్లా అధ్యక్షులు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి నిడిజువ్వి చేరుకుని సుధీర్‌ను పరామర్శించారు. పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక సమయంలో ఇక్కడ జరిగిన ఘటనకు సంబంధించి సుధీర్ రెడ్డి పై ఎర్రగుంట్ల పోలీసులు కేసు నమోదు చేసి ఉన్నారు. ఈ కేసులో సుధీర్ రెడ్డిని 14వ తేదీ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. జరిగిన ఘటనకు సంబంధించి విచారణ జరిపిన డిఎస్పి వెంకటేశ్వ రావు 16వ తేదీ శనివారం మరో మారు విచారణకు రావాలని సుధీర్‌కు 41 నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయితే మాజీ ఎమ్మెల్యే అనారోగ్య కారణాలతో విచారణకు హాజరు కానట్లు తెలిసింది.

CHANGE OF NAME

I, **KUMBAGIRI LAKSHMI DEVI** (OLD NAME), W/O. **K.PAMULATAIAH**. D.No: 1/400-12, ASHOK NAGAR, CHINNA CHOWK, KADAPA CITY - 516002, YSR DISTRICT, ANDHRA PRADESH. I CHANGED MY NAME TO **KANDUKURI LAKSHMI DEVI**. HENCEFORTH, I WILL BE KNOWN AS **KANDUKURI LAKSHMI DEVI**.

కోళ్ల బైలు కాలనీలో ప్రభుత్వ భూమి పట్టపగలే కబ్జా

- కబ్జాదారులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులు
- కబ్జా చేసిన ప్రతి ఇంటికి కరెంటు మీటర్లు ఇచ్చిన ట్రాన్స్కో అధికారులు
- అక్రమ కట్టడాల నిర్మాణంలో ఎమ్మార్వో వాటా ఎంత?
- ఈ కబ్జాలకు ప్రధాన నిందితుడు రెవెన్యూ అధికారి "వీఆర్వో"నే
- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మండలం కోళ్లబైలు పంచాయతీ అమ్మ చెరువు మిట్ట వద్ద వెలుగు స్కూల్ వెనకవైపు పదుల సంఖ్యలో ప్రభుత్వ భూములు ఆక్రమించి అ క్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి కే మురళి ఆరోపించారు. అక్రమ నిర్మాణ ప్రాంతాలకు సిపిఐ నాయకు లు మురళి,మాధవ్ కుమార్ వెళ్లారని, అక్కడ చుట్టుపక్కల వారిని విచారిస్తే ఆప్రాంతంలో సుధాకర్ అనేటువంటి వ్యక్తి సొసైటీ పేరుతో సొసైటీ రామచంద్ర అనే వ్యక్తి పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, ప్రతి ఇంటికి కరెంటు మీటర్ పెట్టారని అన్నారు. కరెంటు మీటర్ పెట్టడానికి వీఆర్వో అనుమతి లేకుండా వీఆర్వో లెటర్ ఇవ్వకున్నా కరెంటు మీటర్ వచ్చే అవకాశం లేదని,ఈ అక్రమ నిర్మాణాల్లో రెవెన్యూ అధికారులు, వీఆర్వో,ఆర్ఐ,ఎంఆర్ఓ లు పాత్ర కీలకంగా ఉందని ఆరోపణ చేశారు. 15 నుండి 20 లక్షల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జా అవుతుంటే రెవెన్యూ సిబ్బంది,సచివాలయం సిబ్బంది ఎందుకు ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోలే దని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారుల ప్రమేయంతోనే ఇవాళ ప్రభుత్వ భూములు పూర్తిగా కబ్జా అవుతున్నాయని,ఈ కబ్జాలు చేసిన వారి పైన,కబ్జాలకు సహకరించిన రెవెన్యూ అధికారుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లి చుట్టుపక్కల లక్షల రూపాయలు విలువ చేసేటువంటి భూములు రెవెన్యూ అధికారుల ప్రమేయంతోనే పతకం ప్రకారమే కబ్జాలు జరుగుతున్నాయని, రెవెన్యూ అధికారులు ప్రమేయం లేకుంటే కబ్జాదారులు పట్టపగలే గుట్టకు నాట్లు పెట్టి ఎలా చదును చేస్తారని అన్నారు. ఇప్పటికైనా మదనపల్లి సబ్ కలెక్టర్ గారు స్పందించి ఈ కబ్జాలపైన విచారణ జరిపించి,కబ్జాకు పాల్పడిన వారి పైన క్రిమినల్ కేసు నమోదు చేసి కబ్జాదారులకు సహకరించిన రెవెన్యూ, సచివాలయ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కబ్జాలపైన సోమవారం సిపిఐ మదనపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కే మాధవ కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న స్థానికులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగ రంలోని 12వ డివిజన్ సుబ్బిరెడ్డి కళాశాలకు అతి సమీపంలో ఉన్న కాలనీలో చినుకు పడితే చిత్తడే అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పో లేదని స్థానికులు వాపోతున్నారు. గత కమి షనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఉన్న స మయంలో అర్జీకి అధికారులు స్పందించి ఎ స్టిమేషన్ కూడా వేశారని స్థానికులు చెబు తున్నారు. చిన్న పాటి వర్షానికి రోడ్డు చిత్తడి గా మారడంతో స్కూలుకు వెళ్లవలసిన పిల్ల లు వృద్ధులు ఆ రోడ్డున నడవాలంటే ఇబ్బం దికరంగా ఉందంటూ ఎక్కడ జారి కింద పడతారో అన్న భయంతో స్థానికులు వాపో తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి మా కాలనీలో రోడ్డు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని స్థానికులు వాపోతున్నారు.

కోనేటిలో మృతదేహం లభ్యం

- ఎస్సై రామకృష్ణయ్య

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు మండల పరి ధిలోని శ్రీ లంకమల అభయారణ్యానికి శు క్రవారం మైదుకూరు పట్టణానికి చెందిన నలుగురు స్నేహితులు లంకమలకు చేరు కొని సరదాగ గుండంలోస్నానమాచరిస్తూ ముగ్గురు యువకులు వద్దకు చేరుకోగా ఆటో మెకానిక్ హబీబుల్లా (36) నీటిలో మునిగిపోయినట్లు నిర్ధారించుకుని తోటి స్నేహితులు చరవాణి ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అ ందుకున్న అట్లూరు ఎస్సై రామకృష్ణయ్య హుటాహుటిన లంకమలకు వెళ్లి సాయం త్రం జోరు వర్షంలో శుక్రవారం రాత్రి పొద్దు పోయేవరకు గాలించిన ఫలితం లేక వెను తిరిగి శనివారం ఉదయాన్నే ఫైర్, పోలీస్ సిబ్బందిచే కోనేటిలో గాలించగా గల్లంతయిన హబీబుల్లా మృతదేహం లభ్యమైనది. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం బద్వేల్ ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లెలోని దేవత నగర్ నాలుగవ నెంబర్ రోడ్డు నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో సంస్థ జ నరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి శ్రీకృష్ణ మ ందిరం ఏర్పాటు చేసి చిన్నారులను శ్రీకృష్ణ వేషధారణలో అలంకరించి ఆడపిల్లలను గోపికమ్మలుగా ముస్తాబు చేసి, శ్రీ కృష్ణాష్ట మి గొప్పతనాన్ని పిల్లలకు వివరించి పిండి వంటలతో మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేసి తరువాత మేళ తాళాలతో పురవీధు లలో శ్రీకృష్ణ గోపికల వేషధారణ చిన్నారుల తో ఊరేగింపుగా వెళ్లి... యాదవుల వేష ధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టగా పిల్లలు కేరింతలతో పుర ప్రముఖుల ఆశీ ర్వాదాలతో... అంగరంగ వైభవంగా కృష్ణా ష్టమి వేడుకలు ముగిసాయి.. ఈ కార్యక్ర మంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ కృష్ణ చరణ్ ముత్తు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు, పుర ప్రముఖులు హాజరయ్యారు.

జాతీయ జెండాతో ర్యాలీ నేరమా?

- జెండా పట్టుకోవాలంటే అనుమతి తీసుకోవాలా
- హెడ్ కానిస్టేబుల్‌పై కూటమి నాయకుడు ఫిర్యాదు

విశాలాంధ్ర-సుండుపల్లె: స్వాతంత్ర దినోత్స వం రోజు జాతీయ జెండాతో ర్యాలీ చేయడం నేరమా, సుండుపల్లిలో జెండా పట్టుకోవాలం టే అనుమతులు తీసుకోవాలా అని భాజపా మండల అధ్యక్షుడు రమణ గౌడ్, జనసేన సీనియర్ నాయకులు రామ శ్రీనివాసులు ప్రశ్నించారు. శుక్రవారం ర్యాలీని అడ్డుకున్న హెడ్ కానిస్టేబుల్ సాదక్ అలీ తీరును తీవ్రంగా ఖండించారు. హర్ ఘర్ తిరంగా పేరుతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఊరు వాడ ర్యాలీలు నిర్వహించి దేశ ఖ్యాతిని చాటుతుంటే జెండాకు సెల్యూట్ కొట్టాల్సిన హెడ్ కానిస్టేబుల్ ర్యాలీని అడ్డుకొని అనుమతులు ఉన్నాయా అని అడగడం సిగ్గుచేటు అన్నారు. అలాంటి వ్యక్తిని విధుల నుండి తొలగించాలని, కేసు నమోదు చేయాలని సుండుపల్లి ఎస్ఐ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు రమణ గౌడ్, జనసేన సీనియర్ నాయకులు రామ శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఎర్రం రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుబ్బరాజు, జిల్లా కార్య వర్గ సభ్యుడు రాజరాయుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి చర్ల శంకరయ్య, ఉపాధ్యక్షులు రెడ్డయ్య ఆచారి, గాలి భాస్కర్, సుధాకర్, చంద్రమోహన్, శ్రీనివాసరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 18 నుండి తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ఈనెల 18, 2025 సోమవారం నుండి ప్రారంభమవుతాయని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ (ఇంచార్జి) డాక్టర్ యువరాజ్ అన్నారు. కొత్తగా చేరిన విద్యార్థులందరూ పేర్కొన్న తేదీన క్యాంపస్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు. కొత్త బ్యాచ్‌ను స్వాగతించడానికి మరియు విద్యావిధానాలు, క్యాంపస్ జీవితం, సంస్థాగత విలువలతో వారికి పరిచయం చేయడానికి ఒక ఓరియంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుంది అని, ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లితండ్రులు కూడా పాల్గొనవచ్చు అని ఆయన అన్నారు. మిట్స్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలుకుటకు రియా హ్యూమనైడ్ రోబో పాల్గొంటుందని ఆయన అన్నారు. 19వ తేదీన ప్రముఖ ప్రేరణాత్మక వక్త యండమూరి వీరేంద్రనాథ్ పాల్గొంటున్నట్లు ఇలాంటి కార్యక్రమాలు మరియెన్నో ఉన్నాయని విద్యార్థులు ఉపయోగించు కోవాలని ఆయన అన్నారు.

మలబార్ గోల్డ్‌లో "వ్యానా కలెక్షన్" ఆవిష్కరణ

- ఆధునిక మహిళల కోసం అద్భుత రత్నాభరణాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సామాజిక బాధ్యత కలిగిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కోటిరెడ్డి సర్కిల్ స్టోర్ లో శనివారం వ్యానా కలెక్షన్ ఆవిష్కరణ జరిగింది. మలబార్ గోల్డ్ విలువైన ఖాతాదారుల కుమార్తెలు అద్భుతమైన వజ్రాభరణాలు ధరించి సందడి చేశారు. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ హెడ్‌లేసన్ సత్యన్ మా విలువైన కస్టమర్ల కుమార్తెలు వజ్రాభరణాల సేకరణ ,ప్రదర్శనలో పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి మహిళ ప్రత్యేకతను చాటేలా జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ఉంటుందని చెప్పారు. సొగసైన కలెక్షన్ లతో పాటు అద్భుతమైన రత్నాలు,అన్ కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాలు లభిస్తాయని తెలిపారు. అన్ని ఆభరణాల తరుగు ఛార్జీలపై 25శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఆధునిక మహిళలకు సరైన ఆభరణాలు ఉన్నాయని, మలబార్ స్టోర్‌ను సందర్శించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ స్టోర్ మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ ఇషాక్ బాషా, స్టోర్ మేనేజర్ నరేంద్ర కుమార్, కడప మేనేజ్మెంట్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్యపై మహిళలు ఇక్కట్లు

- పంట పొలాల్లోకి వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్న వైనం

విశాలాంధ్ర-సిద్ధవటం: మండలంలోని సంటిగారిపల్లె గ్రామం ఎస్సీ కాలనీ వాసులకు గత ఐదు రోజులుగా తాగునీరు రాక పంట పొలాల్లోకి వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నా మని మహిళలు ఖాళీ బిందెలతో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ గత ఐదు రో జులుగా పంచాయతీ సంబంధించిన మంచి నీటి మోటర్ చెడిపోయి దాదాపు 40 కుటుం బాలకు త్రాగునీరు రావడంలేదని సంబంధిత అధికారులు తెలియజేసిన సమస్య పరిష్కారం చేయక పంట పొలాల్లోకి వెళ్లి తాగునీరు తెచ్చుకునే దుస్థితి ఏర్పడిందని అధిక వర్షాల వల్ల కాలనీలో రహదారులు సరిగా లేక వర్షపు నీరు నిలువతో దోమలు విపరీతంగా ఉన్నాయని ఆ ప్రాంత వాసులు తెలియజే శారు. సమస్య పరిష్కారం చేయాలని కాలనీ వాసులు తెలిపారు. ఈ విషయమై పంచాయ తీ సెక్రెటరీ కరిముల్లా వివరణ కోరగా సంటి గారి పల్లె ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్యపై ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చా యని సర్పంచ్ సహకారంతో త్రాగునీటి సమ స్య పరిష్కారం చేస్తామని కాలనీలో వర్షపు నిలువ ఉన్నచోట దోమల నివారణ కొరకై బ్లీచింగ్, అబేట్‌పిచికారి చేస్తామన్నారు.

గుర్తుతెలియని వృద్ధ మహిళలకు అంత్యక్రియలు

కార్యక్రమంలో సిద్ధవటం కానిస్టేబుల్ శివప్రసాద్, కాశీ విశ్వనాధ సేవా సమితి సభ్యులు ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్ల కొండ రవి, పురుషోత్తం, సురేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సిద్ధవటం: మండలంలోని భాకరా పేట సమీపాన హైవే రోడ్డు పక్కన గుర్తు తెలియని(85) వృద్ధ మహిళ ఉండడంతో సానికులు పోలీసులకు సమాచారం తెలపడం తో మెరుగైన వైద్య సేవలు కోసం కడప రిమ్స్ తరలించి వైద్యం తీసుకుంటుగా గత శనివారం రిమ్స్ వైద్యశాలలో మృతి చెందింది ఆమె ఆచూకీ కోసం కడప రిమ్స్ వైద్యశాల మార్చురీలో ఒకరు వారం రోజులపాటు ఉంచ గా ఆమె బంధువులువెవరు ఈ రాకపోవ దంతో శనివారం కడప కాశి విశ్వనాథ సేవా సమితి సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధ మహిళకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ

దుప్పట్లు, బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో భవిత కేంద్రంలో చదువుకుంటున్న మానసిక వికలాంగ విద్యార్థులకు శనివారం దుప్పట్లు, స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు. సింహాద్రిపురం మండలం చవ్వారుపల్లె గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడిగా ఉచిత సేవలు అందించిన గంగిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, డాక్టర్ ఇరికిరెడ్డి అభిలాష్ రెడ్డిలు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్డి, డాక్టర్ అభిలాష్‌రెడ్డి, వికలాంగుల సంఘం కార్యదర్శి వెంకటసుబ్బయ్య, శీలం సునీల్‌కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

19నుంచి భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని గీతామందిరంలో ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు భాగవత సప్తాహం కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీమత్ భగవద్గీత ధర్మ ప్రసార సమితి నిర్వాహకులు తెలిపారు. ప్రవచ పద్ధతిలో సప్తాహం కార్యక్రమం ఉంటుందన్నారు. వారు మాట్లాడుతూ 19న విశ్రాంత తెలుగు పండితులు పాలెం లక్ష్మీనారాయణ, 20న విశ్రాంత హిందీ మాస్టర్ రాఘవరెడ్డి, 21న విశ్రాంత ఉపాధ్యాయులు నరసింహారెడ్డి (బదవాండ్లపల్లి), 22వ తేదీన నార్పల బసప్ప, 23న విశ్రాంత ఉపాధ్యాయులు సోమప్ప, 24 రాజంపేట చిన్మయ మిషన్ సభ్యులు రమణయ్య, 25వ తేదీన విశ్రాంత అధ్యాపకులు చంద్రశేఖర్‌రెడ్డిలు ఉపన్యాసం ఉంటుందని తెలిపారు. విశ్రాంత తహశీల్దార్ రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రసాదసేవా కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర- పులివెందుల: నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారుల చిన్నికృష్ణుడి వేషధారణలు ఆకట్టు కున్నాయి. ఏడాదిలో శ్రావణమాసంలో వ చ్చే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా అన్ని ప్రాంతాలల్లో చిన్నికృష్ణుడి వేషధారణ లు కనిపించాయి. ఈ సందర్భంగా కోలా టం ప్రదర్శన, అలాగే ఉట్టిగొట్టు కార్యక్రమా లకు స్పందన లభించింది. అలాగే ఆలయా ల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లింగాలలో..

లింగాల మండల పరిధిలోని రామన్న తలపల్లె గ్రామంలో శనివారం శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణజ న్మాష్ట మి పురస్కరించుకుని ఆ గ్రామంలో వేదమంత్రాలతో, స్వామివారికి అభిషేకం అర్చన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యువకులు విద్యార్థులు, చిన్నపిల్లలు, శ్రీకృష్ణ, గోపిక, వేషధారణలో, ఉట్టి కొట్టా రు. ఉట్టికొట్టు, కార్యక్రమంలో పెద్దలు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం వేళలో మేళా తాళాలతో ఘనంగా కోలాటాల నడుమ స్వామివారిని, గ్రామోత్సవం, నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులందరూ పాల్గొన్నారు.

జాతికి ఆదర్శనీయం.. సర్దార్ డాక్టర్ గౌతు లచ్చన్న

- జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుడు.. సర్దార్ డా.గౌతు లచ్చన్న జాతికి ఆదర్శనీయం అని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్నారు. శనివారం కడప కలెక్టర్ లోని పిజిఆర్ఎస్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ... సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సర్దార్ డా. గౌతు లచ్చన్న చేసిన కృషి రాష్ట్రానికే కాకుండా యావత్ భారతావనికే ఆదర్శం అని చెప్పవచ్చున్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన త్యాగం, పోరాటస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు అయిన సర్దార్ డా. గౌతు లచ్చన్న 1909 సంవత్సరంలో ఆగష్టు 16న శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు ఎనిమిదో సంతానంగా జన్మించారన్నారు. ఆయన తన చిన్న వయస్సులోనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మరియు ఇతర ప్రధాన పోరాటాలలో పాల్గొన్నారన్నారు. బెర్హంపూర్ మరియు రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో సహ అనేక ఖైదులను ఆయన అనుభవించారన్నారు. దూరదృష్టి, దృఢమైన గాంధేయవాది అయిన గౌతు లచ్చన్న అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు సలిపారన్నారు. హరిజన సేవాసంఘాన్ని స్థాపించి, హరిజనుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశారన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా.. డీఆర్వో, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించగా.. పలువురు వక్తలు లచ్చన్న జీవితంలో జరిగిన విశేషాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, బిసి సంక్షేమ శాఖ అధికారి అంజల, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ డీసీవో ఉదయశ్రీ, జిల్లా కో.ఆపరేటివ్ అధికారి వెంకట సుబ్బయ్య, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, విశ్రాంత బీసీ వెల్ఫర్ అధికారి వెంకట సుబ్బయ్య, పలు సంక్షేమ శాఖల అధికారులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: పుల్లంపేట మండలంలోని బావికాడపల్లి పంచాయతీకి కార్యాలయ భవనం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బావికాడపల్లి సెంటర్ అంకాలమ్మ గుడి వద్ద ఆగష్టు 15 న టిడిపి సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీ నాయుడు, కాపెర్ల శ్రీరాములు, గుడి పూజారి, చవన అంజి తదితరులు సెక్రటరీ చైతన్యతో కలిసి ప్రత్యేక గ్రామసభ పంచాయితీ కార్యాలయం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. పంచాయితీ అభివృద్ధి కొరకు 9అంశాలపై గ్రామసభలో సుదీర్ఘంగా చర్చించారు. పంచాయితీ అభివృద్ధి కొరకు ప్రత్యేక గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. బావికాడపల్లి గ్రామపంచాయితీ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని డిమాండ్ చేశారు.

వైభవంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణం

విశాలాంధ్ర-రాజంపేట: పట్టణ శివారులోని వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శనివారం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. తొలుత కల్యాణ ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి, ప్రత్యేకంగా తయారు చేసిన వేదికపై కొలువు దీర్చారు. అనంతరం ఆలయ పురోహితులు రాజేంద్రన్ నాగేశ్వర స్వామి నేతృత్వంలో స్వామి వారి కల్యాణ క్రతువును వేద మంత్రోక్తునలతో కమనీయంగా జరిపించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు రాజంపేట నలుమూల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీంతో వేణుగోపాల స్వామి ఆలయం భక్తులతో నిండి పోయింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వంలో ఉన్నారు. ఆలయ పురోహితులు నాగేశ్వర స్వామి కృష్ణాష్టమి విశిష్టతను భక్తులకు తెలియచేశారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఎలాంటి అసౌకర్యం జరగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థ ప్రసాదాలు అందచేయడంతో పాటు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం కళ్యాణ ఉత్సవ మూర్తులు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామి వారి ఊరేగింపు సందర్భంగా పలువురు భక్తులు బ్యాండ్ వాయిద్యాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ ముందుకు సాగారు. దీంతో పట్టణంలో కోలాహల వాతావ రణం నెలకొంది.

వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-సింహాద్రిపురం: సింహాద్రిపురం పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం అర్చకులు విజయ, రంగనాయకుల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను పురస్కరించుకుని కడప జిల్లా మైదుకూరు మండలం దగ్గాయపల్లి కళాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాట కార్యక్రమం ఆకట్టుకుంది. రాత్రికి సదరు మండలంలోని సంద్యాలంపల్లి కళాకారుల ఆధ్వర్యంలో చెక్కభజన నిర్వహిస్తామని తెలిపారు.

ఈశ్వరిదేవి ఆలయం దాతల సహాయంతో అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: పుణ్యక్షేత్రమైన జగన్మాత ఈశ్వరి దేవి ఆలయం దాతల సహాయంతో అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఇప్పటికే దాతలు అమ్మవారి ఆలయానికి దాతలు ముందుకు వస్తున్నారని ఆలయానికి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, కానాల మల్లికార్జునరెడ్డి 10 లక్షల రూపాయలు విరాళాలు అందించారని ఈశ్వరి దేవి మఠం, మఠాధిపతులు, శ్రీ వీర శివకుమార్ స్వామి పేర్కొన్నారు. అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శుక్రవారం వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకొని జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం భక్తులు దాతలు ముందుకొస్తున్నారని రాబోయే రోజుల్లో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు ఇంకా కొంతమంది అమ్మవారి ఆలయానికి సహకరిస్తున్నారని వారు తెలిపారు, అనంతరం ఆయన నూతన వాహనానికి మఠాధిపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో మఠాధిపతులు తమ్ముడు సంపత్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పూజ శివ యాదవ్ లగసాని గంగరాజు, నాగయ్య, యాదవ్, మస్తాన్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణం సరే.. సూపర్‌సిక్స్‌లో సూపర్‌హిట్ నిజమెంత..

విశాలాంధ్ర-వేంపల్లి: స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం హర్షణీయమే కానీ సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించడంలో నిజమెంతని మాజీ రాజ్యసభ సభ్యులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హర్షణీయమన్నారు. కానీ అదే సమయంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడంలో వాస్తవం లేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటిపోయిందని, ఇప్పటికి కూడా సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన హామీ యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పినటువంటి హామీ ఇంతవరకు అమలు కాలేదన్నారు. 3000 రూపాయలు కాదు కదా మూడు రూపాయలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఆ విధంగా నిరుద్యోగ యువతను కూటమి నమ్మించి మోసగించడం జరిగిందన్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని కూటమి తన మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. అధికారం చేపట్టి 14 నెలలు గడచినా అప్పు టివరకు అతిగతి లేదన్నారు. .ఆ విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలను కూట మి ప్రభుత్వం మోసగించడం కాదా అన్నారు. ఆడబిడ్డ నిధి కింద 19 ,59 సం వత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబి డ్డకు, ప్రతి మహిళకు నెలకు 1500 రూపా యలు ఆర్థిక సహాయం చేస్తామని కూటమి తన ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ లో చెప్పింది. 14నెలలు దాటిపోయింది. ఇంత వరకు పైసా ఆర్థిక సహాయం చేయలేదు .ఆ విధంగా ఆడబిడ్డలను నమ్మించి కూటమి ప్రభుత్వం మోసగించిందన్నారు. తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి అందులో 2000 రూపాయలు కోత కోసి కేవలం 13 వేల రూపాయలు మాత్రమే అందించారన్నారు. అది కూడా 2024-25 విద్యా సంవత్సరానికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని .ఆ విధంగా తల్లికి వందనానికి కోత విధించిందన్నారు. రైతులకు సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం కింద కూడా అనేక కోతలు .రాష్ట్రంలో 76 లక్షల మంది రైతులు ఉంటే అందులో 46 లక్షల 86 వేల మందికి మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతోందన్నారు. ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం 20000 రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో , సూపర్ స్టిక్స్ హామీలలో చెప్పి ప్రస్తుతం 6000 కోత కోసి 14 వేల రూపాయలను మాత్రమే ఇవ్వడంలో మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇందులో కూడా 2024 -25 ఆర్థిక సంవత్సరానికి పైసా కూడా ఇవ్వలేదని ఆరోపించారు. . కాబట్టి ఆ విధంగా అన్నదాత సుఖీభవ పథకానికి కోతలు విధించడం జరిగిందని, కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పినట్లు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదు. అది పాక్షికంగా మాత్రమే అమలవుతోందన్న విషయం రాష్ట్ర వ్యాప్తంగా తెలుస్తోందని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు.

18న ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక సాయి కృపా ప్రథమ చికిత్స కేంద్రం ప్రాంగణంలో 18వ తేదీ సోమవారం అనంతపురం పట్టణానికి చెందిన కిమ్స్ సవేరా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్ఎంపి వైద్యులు ఉల్లికళ్ళ నారాయణ తెలిపారు. ఉదయం 9నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. గుండె, ఛాతినొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, కాళ్లవాపులు వంటి వాటికి వైద్యులు పరీక్షిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కమనీయం కొండ గోపాలస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-అట్లూరు: కొండూరు, రెడ్డిపల్లి, అట్లూరు గ్రామాల మధ్య కొండలో వెలసిన శ్రీ కొండ గోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శనివారం రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. తొలుత కళ్యాణ ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకంగా తయారు చేసిన వేదికపై కొలువు దీర్చారు. అనంతరం ఆలయ పురోహితులు సురేష్ వర్మ స్వామి, రమేష్ వర్మ స్వామి ల నేతృత్వంలో స్వామి వారి కళ్యాణ క్రతువును వేదమంత్రోత్సనలతో కమనీయంగా జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ధర్మకర్త నందగోపాల్ రెడ్డి సతీమణి విజయ లలిత, బోవిల్ల. వేణుగోపాల్ రెడ్డి,పొన్నవోలు సులోచన, పొన్నవోలు సాంబశివారెడ్డి, బోవిల్ల. జయ కృష్ణారెడ్డి , బోవిల్ల. గోపి కృష్ణారెడ్డి. పాలకొండు రాజగోపాల్‌రెడ్డి (రిటైర్డ్ ఉపాధ్యాయుడు)లతో పాటు కడప, ఒంటిమిట్ట, సిద్దవటం, బద్వేల్ పట్టణ నలుమూల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. దీంతో శ్రీ కొండగోపాలస్వామి ఆలయం భక్తులతో నిండిపోయింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వంలో ఉన్నారు. ఈసందర్భంగా ఆలయ పురోహితులు కృష్ణాష్టమి విశిష్టతను భక్తులకు తెలియచేశారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఎలాంటి అసౌకర్యం జరగ కుండా భారీ ఏర్పాట్లు చేసి. భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థ, ప్రసాదాలు అందించారు. అన్న ప్రసాదాలను అట్లూరు గ్రామ వాస్తవ్యులు భారీ ఎత్తున సుమారు 5వేల మందికిపంపిణీ చేశారు. కళ్యాణం అనంతరం కళ్యాణ ఉత్సవ మూర్తులు కొండూరు గ్రామ పుర వీధుల్లో ధర్మకర్త నందగోపాల్ రెడ్డి బ్రదర్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాలస్వామి ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామి వారి ఊరేగింపు సందర్భంగా పలువురు భక్తులు బ్యాండ్ వాయిద్యాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ ముందుకు సాగారు. దీంతో కొండూరు గ్రామంలో కోలాహల వాతావరణం నెలకొంది. కొండపైన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్లూరు ఎస్సై రామకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చేనేత క్లస్టర్లపై విచారణ జరిపించండి

– సిపిఐ ప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర-కడప: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు చేనేత దినోత్సవ సందర్భంగా విడుదల చేసిన రుణాలు ఎంత మంది కందిందో సంబంధిత అధికారులు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేనేతలకు ప్రతిష్ఠాత్మకంగా వారి ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేనేత దినోత్సవం సందర్భంగా రుణాలు విడుదల చేసే క్లస్టర్ నిర్వహిస్తున్న నిర్వాహకులు ఆ డబ్బులను లక్షల రూపాయల దోచుకోవడం జరిగిందని. వాటి పైన సమగ్ర విచారణ జరిపించే విధంగా అధికారులు ప్రయత్నం చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ రాజేంద్ర నాగేంద్ర పాల్గొన్నారు.

కృష్ణాష్టమి ప్రత్యేక కార్యక్రమాలలో తెదేపా నేతలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కృష్ణాష్టమి వేడుకల్లో ప్రత్యేకంగా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి కృష్ణాష్టమి కార్యక్రమాల్లో ప్రత్యేకంగా పాల్గొని ఖాజీపేట కృష్ణాష్టమి వేడుకల్లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు కార్యక్రమం చేపట్టి అదేవిధంగా బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని ముడమాలలో సిద్దయ్యగారి మఠం సమీపంలో ఉన్న కృష్ణుని ఆలయంలో ప్రత్యేక పూజలు తెలుగుదేశం పార్టీ, సర్పంచులు, వేమిరెడ్డి, ముని రెడ్డి చిలమల లక్ష్మీదేవి, నారాయణ యాదవ్ నాయకులు ఆగిపోయిన రమణ యాదవ్ ప్రత్యేక పూజలు పాల్గొని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, ఆదేశాల కృష్ణాష్టమి పర్వదినాల సందర్భంగా భక్తులకు ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణాష్టమి పండుగ పర్వదినాల సందర్భంగా ప్రతి సంవత్సరం మైదుకూరు శాసనసభ్యులు ఆయన కుటుంబ సభ్యులతో అన్నదానం కార్యక్రమం చేపట్టడం భక్తులకు ప్రత్యేకంగా అన్నదానాన్ని చేపట్టి భక్తులు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలియజేసినట్టు వారు తెలిపినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు భక్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో కృష్ణాష్టమి, శ్రావణ మాస నాలుగవ శనివారాన్ని ప్రజ లు ఘనంగా జరుపుకున్నారు. గాలివీడు పంచాయితీ అరవీటి వాండ్ల పల్లెలో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో వేద పండితులు నాగఫణి కిశోర్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. కొంతమంది ప్రజలు చిన్నపిల్లలకు కృష్ణుని వేషాధారణతో అలంకరించారు. అలాగే శ్రావణ మాసాలలో నాలుగవ శనివారం రోజును పురస్కరించుకొని మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణ వీధి శ్రీవెంకటేశ్వరాలయం, అరవీడు ఆంజనేయ స్వామి ఆలయం, గేటు శ్రీకోదండ రామాలయంలో పూజలు నిర్వహించారు. గండిమడుగులో భక్తులు స్నానం చేసి ఒడ్డున ఉన్న అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలలోని ఆంజనేయస్వామి ప్రత్యేకంగా అలంకరించి పూజలను నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అన్ని ఆలయాల యందు ఉచిత అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నులివీడు పంచాయితీ దేవరకొండ పైన వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాన్ని నిర్వాహకు లు అత్యంత వైభవంగా నిర్వహించారు. కొం డపైన వెలసిన స్వామివారిని దర్శించుకోవడా నికి చుట్టుపక్కల గ్రామాలైన కొర్లకుం ట, పందికుంట, తలముడిపి, నూలువీడు, బోరెడ్డి గారిపల్లి, పూలికుంట, సీసీ పల్లి నుంచి అత్యధి కంగా ప్రజలు తరలి రావడం జరిగింది. భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా నాలుగవ శనివారం దేవరకొండ పైన లక్ష్మి నరసింహ స్వామి వేడుకను నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తోంది.

ఇబ్బందులకు గురి చేస్తున్న పీడీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఉపాధి హామి పథకం ద్వారా తమవంతుగా విశేష సేవలు అందిస్తున్న తమ పట్ల ఇబ్బందులకు గురి చేస్తున్న పీడీపై తక్షణమే చర్యలు చేపట్టి తమను అన్ని విధాల ఆదుకోవాలని ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ జాల శివ కోరారు. ఈ మేరకు అసోసియేషన్ నాయకులు మీడియాతో మాట్లాడారు. గత 19 సంవత్సరాలుగా తాము ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామీణ ప్రజలు వలసలు పోకుండా వారికి ఉపాధి కల్పిస్తూ ఉపాధి హామి పథకానికి వెన్నుముకగా నిలిచామన్నారు. ఇటు కూలీలు, అటు అధికారులకు వారధిగా ఉంటూ చాలీచాలనీ వేతనాలతో జీవితాన్ని వెళ్లదీస్తూ వస్తున్నామన్నారు. ప్రస్తుతం పీడీ వచ్చాక అనేక మంది ఫీల్డ్ అసిస్టెంట్లను అన్యాయంగా, అక్రమంగా వ్యవహరిస్తూ మా జీవితాలను రోడ్డుపాలు చేశారన్నారు. పీడీ నిరణయాలు చట్ట వ్యతిరేకమైనవే కాకుండా న్యాయస్థానాలు, కలెక్టర్ నిర్ణయాలను సైతం ఈయన తీసుకుంటున్నారు. ఇలాంటి పీడీని వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేయాలని, ఆయన తీరుపై విచారణ నిర్వహించాలని కోరుతున్నామన్నారు. జిల్లాలో తొలగించిన వారిలో చాలా వరకు జాబ్‌కార్డుల అంశం సాకుగా చూపారని, అసలు ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ విషయంగా తమకు తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, బయారెడ్డి, వెంకటసుబ్బమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, పీరయ్య, వరుద్ది దేవి, విక్టోరియా, మహేశ్వర్‌రెడ్డి, ఓబయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర మహసభలు జయప్రదం చేయండి: వెంకటశివ

విశాలాంధ్ర-కడప రూరల్: సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ పిలుపునిచ్చారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఈనెల 23న ఒంగోలులో మహాసభలు జరుగనున్నట్లు పేర్కొన్నారు. పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా ఎర్రకోటలో శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ఆయన తప్పుబట్టారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను మోడీ వక్రీకరించారంటూ మండిపడ్డారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మల్లికార్జున, మునేయ్య, భాగ్యలక్ష్మి, యేసురత్నం, జయరామయ్య, పకీరప్ప, నరసమ్మ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సిద్దవటం: స్థానిక శ్రీనలంద పాఠ శాల యందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల అడ్మి నిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటేష్ తెలిపారు. ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారిని ఫణి రాజకుమారి విచ్చేసి జెండాను ఎగరవేశారు. వీరు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంతో సాధించిన స్వాతంత్ర్యం స్వేచ్ఛగా అనుభవిస్తూ ఎంతో ప్రగతిని సాధించామన్నారు. అలాగే పాఠశాల కరెస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ 1857 లోనే స్వాతంత్ర ఉద్యమం ఝాన్సీ లక్ష్మీబాయితో మొదలై గాంధీ, వల్లభాయ్ పటేల్,సుభాష్ చంద్రబోస్, లాలా లజపతి రాయ్ లాంటి ఎందరో మహనుభావులు పోరాడి స్వాతంత్రాన్ని సాధించారని వారు అన్నారు. పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ మన జాతీయ త్రివర్ణ ప్రతకాన్ని మన తెలుగు వారైన పింగలి వెంకయ్య రూపొందించారని కాషాయవర్ణం -సౌర్యానికి, తెలుపు – శాంతి, సత్యానికి, ఆకుపచ్చ – భారతదేశ పాడిపంటల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తాయని వారన్నారు. అలాగే రిటైర్డ్ సీఈఓ కోఆపరేటివ్ బ్యాంక్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులే ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపుని చ్చారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన దేశభక్తి గీతాలాపనలు, కోలాటం, సాం స్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకు న్నాయని వారు తెలిపారు. పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర మహసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మైదుకూరు: సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కడప రోడ్డులోని ఆకుల కాంప్లెక్స్‌లో నియోజకవర్గ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 23, 24, 25వ తేదీల్లో రాష్ట్ర మహాసభలు ఒంగోలులో పార్టీ నిర్వహించతలపెట్టిందని తెలిపారు. మహాసభలకు ప్రజలు, కార్మికులు, కర్షకులు తరలి రావాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను, గోడ పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సహాయ కార్యదర్శి షావల్లి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి శివరాం, బి.మఠం మండల కార్యదర్శి ప్రభాకర్, చాపాడు మండల కార్యదర్శి రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు, దువ్వూరు మండల కన్వీనర్ రవి, కార్యవర్గ సభ్యులు వీరయ్య, నారాయణ, చెన్నూర్ల రవి, విజయలక్ష్మి, రమణమ్మ, బాలసుబ్బయ్య, జయరాజు, బాలాజీ పాల్గొన్నారు.

ఎస్ఐని ఘనంగా సత్కరించిన విజ్‌డమ్ విద్యా సంస్థల యాజమాన్యం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రైనింగ్ ఎస్ఐ శోభను 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజ్‌డమ్ విద్యా సంస్థల యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి ఆహ్వానించి శాలువా కప్పి, విలువైన మెమెంటో అందజేసి విజ్‌డమ్ విద్యా సంస్థల యాజమాన్యం వారు ఘనంగా సత్కరించారు.ట్రైనింగ్ ఎస్ఐ శోభ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో విజ్‌డమ్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ టి ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ మదన్‌మోహన్, హెచ్ఎం ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్ పట్టణంలో విస్తృతంగా వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ, పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు, వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి జరిమానా విధించారు, ప్రతి వాహనదారులు వాహనాల సంబంధించిన రికార్డు, డ్రైవింగ్ లైసెన్స్ కంపల్సరిగా ఉండాలని తెలియజేశారు, ట్రాఫిక్ అంతరానికి పాల్పడకుండా వాహనదారులు కూడా సహకరించాలని వాహనాలు తనిఖీలో పలువురికి సూచించారు. పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయంగా ఢీ కొట్టలేక మిథున్ రెడ్డి పై తప్పుడు కేసు

సమాచార హక్కు చట్టం అధ్యక్షులు.మద్దిరాళ్ళ మల్లికార్జున

విశాలాంధ్ర- పీలేరు: పట్టణకేంద్రం లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు రాజమండ్రి సెంట్రల్ జైల్లో అక్రమ నిర్బంధంలో ఉన్న రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి అంతా మంచి జరగాలని, త్వరగా సచ్చీలుడుగా బయటకు రావాలని, ఎంతో భక్తి శ్రద్ధలతో, ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష మాలను ధరించి స్వామి వారిని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు.మద్దిరాళ్ళ మల్లికార్జున ప్రత్యేకంగా పూజలుచేసి ప్రార్థించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు శ్రీ అయ్యప్ప స్వామి చల్లని చూపుతో మనోధైర్యంగా, ఆయురారోగ్యాలతో పాటు కూటమి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులలో నిర్దోషిగా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. నీతి, నిజాయితీ,విశ్వసీయత, నిబద్ధతకు మారు పేరుగా, ప్రజా సేవకు అంకితమై, ప్రజల కోసం కష్టపడి పనిచేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడు మిద్దున్ రెడ్డి అని పేర్కొన్నారు. రాజకీయం"అనేది ఎవరు జాగీరు కాదని, పదవులు శాశ్వతం కాదని, ప్రజలు అవకాశం ఇచ్చినప్పుడు మంచి చేయాలని, వారి మనసుల్లో స్థానం పొందాలి అని, అరాచకాలు చేసుకుంటూ పోతే ప్రజల్లో తెగింపు విప్లవం వస్తుందన్నారు. ఇంకెంతకాలం ఈ కక్ష సాధింపు రాజకీయాలు, ఎల్లకాలం మీ ప్రభుత్వంమే అధికారంలో ఉంటుందా? ప్రభుత్వం మారదా? అప్పుడు మీ పరిస్థితి ఏమిటి? రేపు ప్రతి యాక్షన్ కి రియాక్షన్ ఉంటుందని, 20 29 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని,వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అవార్డు విధి బాధ్యతను మరింత పెంచింది :ఎస్ఐ భక్తవత్సలం

విశాలాంధ్ర-సంబేపల్లె: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తనకు అందిన అవార్డు విధి బాధ్యతను మరింత పెంచిందని సంబేపల్లె ఎస్సై భక్తవత్సలం తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తన సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కేంద్రం రాయచోటిలో జిల్లా పోలీస్ పేరెడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో నీతి నిజాయితీగా పనిచేసినప్పుడే ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. ఈ ప్రశంస తనమీద మరింత బాధ్యతను పెంచినట్లు తెలిపారు.

డీమ్డ్ టు బి యూనివర్సిటీకి కొత్త నియామకాలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీ పంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ డీమ్డ్ టు బి యూని వర్సిటీకి కొత్త నియామకాలను యూని వర్సిటీ ఛాన్సలర్, వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి ప్రకటన విడు దల చేశారు. డాక్టర్ డి. ప్రదీప్ కుమార్ (ఇన్-ఛార్జ్), యూనివర్సిటీ రిజిస్ట్రార్ గాను మార్పురి ప్రతిభ అదనపు రిజిస్ట్రార్ (ఆర్థిక, వ్యయం) గాను డాక్టర్ సాయి కుమార్ కంట్రో లర్ అఫ్ ఎక్సమినేషన్ (ఇన్-ఛార్జ్)గా నియమితులయ్యారని ఆయన అన్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి వీరికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ ఎన్. ద్వారకానాథ్, యాక్టింగ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి. యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపి రాష్ట్ర యూత్ కార్యదర్శిగారాహుల్ చక్రవర్తి రెడ్డి నియామకం

విశాలాంధ్ర - పీలేరు: వై.యస్.ఆర్.సి.పి. రాష్ట్ర యూత్ కార్యదర్శిగా సి.రాహుల్ చక్రవర్తి రెడ్డి నూతనంగానియామకంతో పాటు ఎంపికైయ్యారు.శనివారం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు వై.యస్.ఆర్.సి.పి. రాష్ట్ర యూత్ కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన సి.రాహుల్ చక్రవర్తి రెడ్డిమర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్చం ఇచ్చి శాలవలతో సత్కరించారు.ఈ సందర్భంగా రాహుల్ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతు వైసీపీ పార్టీని బలోపేతం చేయడమే తమ ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నమయ జిల్లా యూత్ ఉపాధ్యకుడు పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి,గిరీష్ రెడ్డి,వినీష్ రెడ్డి,హేమంత్ రెడ్డి,చినేపల్లి రవిచంద్ర రెడ్డి, భారత్ నాయుడు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి:సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. కృష్ణప్ప

విశాలాంధ్ర - ములకలచెరువు : ప్రజా పోరాటాల రథసారథి సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక మదనపల్లి రోడ్డు నందు గల పార్టీ కార్యాలయంలో మండల ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ.కృష్ణప్ప, నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనో హర్ రెడ్డి లు మాట్లాడుతూబీభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించి 2025 డిసెంబర్ 26 నాటికి నూరు సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నదని,కొనియాడారు.నాటి నుండి నేటి వరకూ దేశ సమైక్యత,సమగ్రత కోసం సమరశీల పోరాటాలు చేస్తూనే ఉన్నదని,దేశ స్వాతంత్ర్యం కోసం మీరట్, పెషావర్ కుట్ర కేసులు, నిర్బంధాలను, నిషేధాలను,అరెస్టులు, జైళ్లు,తుపాకీ తూటాలను, ఉరికంబాలను లెక్కచేయకుండా ఇటు జనంలోనూ అటు జైళ్ల లోను పోరాటాలు చేసి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాన నిలిచిందన్నారు.కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం 2014 ఎన్నికల్లో నల్లధనం వెలికితీత,పన్నుల భారం తగ్గింపు,ధరల నియంత్రణ,ప్రతి కుటుంబం బ్యాంకు అకౌంట్లో లక్షలు జమ, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన తదితర వాగ్దానాల అమలులో విఫలమైందన్నారు. ప్రజలు, ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకు నెట్టి తినే తిండి పైన,కట్టుకునే బట్ట పైన, ఆంక్షలు విధించి కులం పేరుతో,మతం పేరుతో, భావం పేరుతో,భాష పేరుతో,దేవుని పేరుతో, దేశభక్తి పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నదని ఆవేదన చెందారు.కరువు,వలసలు, ఆత్మహత్యల శాశ్వత విముక్తికి పెండింగ్ లో ఉన్న గాలేరు-నగిరి, హంద్రీ-నీవా,తెలుగుగంగ, వెలుగొండ ప్రాజెక్టులు, పంట కాలువల పూర్తికి అటవీ అనుమతులు, నిధులు,నికర జలాల కేటాయింపుల్లో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు.ప్రజా వ్యతిరేక విధానాలపై,దేశ సమైక్యత,సమగ్రత కోసం, విభజన హామీల అమలు కోసం,పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం,పారిశ్రామిక అభివృద్ధి,విద్యార్థి, యువజన,శ్రామిక,మహిళ, దళిత,మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం,భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని సమరశీల పోరాటాలకు సమాయుత్తమయ్యేందుకు ఆగస్టు 20 వతేదీ నుండి 25 వరకూ,ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో రాష్ట్ర 28వ మహాసభలు జరుగుతున్నాయని,23వ తేదీన జరిగే ప్రదర్శన,బహిరంగ సభలకు జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని,ఈ మహాసభలకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కష్టజీవులు,ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కె. అంజనప్ప,సహాయ కార్యదర్శి ఎస్.నిజాముద్దీన్,వేమనారాయన,ఉత్తన్న,సుబ్బన్న, రెడ్డప్ప,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మదనపల్లె: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెంది, ముళ్లకంపల్లో పడి ఉండడం కలకలం రేపుతోంది. ఈ సంఘటన శనివారం సిటీయం గ్రామంలో వెలుగు చూసింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసున్న ఒక వ్యక్తి డ్రాయర్ మినహా పూర్తి నగ్నంగా కాళ్లు, చేతులు కట్టేసి ఉన్న స్థితిలో, రైల్వే ట్రాక్ పక్కన పడి మృతి చెందాడు. ఉదయాన్నే స్థానికులు గమనించి తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎవరో గుర్తు తెలియని ప్రయాణికుడు రైల్లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు కింద పడి చనిపోయాడని భావించి తమకు సంబంధం లేదని రైల్వే పోలీసులకు సమాచారం అందించి. వెళ్లిపోయారు. అయితే సంఘటన స్థలాన్ని బట్టి చూస్తే మృతుడి చేతులు, కాళ్లు కట్టేసిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒంటిపైన రక్త గాయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే ఇతను రైల్లో నుంచి పడి గాయపడి చనిపోయాడా, లేక ఎవరైనా హత్య చేసి ఇక్కడ పడేసారా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. స్థానికులు సైతం ఎవరో హత్య చేసి ఇక్కడ పడేసి ఉంటారని అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. తాలూకా పోలీసులు మాత్రం ఇది ముమ్మాటికీ హత్య కాదని, ప్రమాదవశాత్తు కదులుతున్న రైల్లోనుంచి పడిపోయి చనిపోయాడని అంటున్నారు. రైల్వే పోలీసులు మృతి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకులకే కేటాయించాలి

విశాలాంధ్ర-మదనపల్లె : పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి మండలం, దిగుపల్లిలో కొలువైన ప్రముఖ పుణ్యక్షేత్రం, వాల్మీకి బోయల ఆడబిడ్డ అయిన బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకులకే కేటాయించాలని వాల్మీకి మహాసేన డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తారాసి హరికృష్ణ మాట్లాడుతూ రాజకీయ నాయకులు వాళ్ల స్వార్థం కోసం పలుకుబడితో, డబ్బు అహంకారంతోనో వాల్మీకుల బోయకొండ చైర్మన్ పదవిని ఇంతవరకు వాల్మీకులకు కేటాయించలేదని ఆరోపించారు. వాల్మీకుల ఆరాధ్య దైవం, వాల్మీకుల ఆడబిడ్డ అయిన బోయకొండ గంగమ్మ చైర్మన్ పదవిని వాల్మీకులకే కేటాయిస్తామని గతంలో అన్ని రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎవరు అమలు చేయలేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ కోసం కష్టపడి పనిచేసిన వాల్మీకి బోయలు ఎంతోమంది ఉన్నారని వారిని గుర్తించి ఆలయ చైర్మన్ పదవి ఇచ్చి ఆత్మగౌరవాన్ని నిలపాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఒక్క పదవీ వాల్మీకికి ఇవ్వలేదన్నారు. వాల్మీకి ఫెడరేషన్ కు నిధులు సమకూర్చి, అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చిప్పిలి చిన్నరాయప్ప, డాక్టర్ శ్రీనివాసులు, సుధాకర్, శ్యాంప్రసాద్, నరసింహులు, చందు, కన్నయ్య, హరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరులోఘనంగాశ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరులో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలుయాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోశ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను యాదవ సంఘం సభ్యులు ఎద్దుల మహేష్ యాదవ్ అధ్యక్షతనఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యాదవ సంఘ నాయకులు, వక్తలుమాట్లాడుతు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచే పవిత్ర వేడుక. దేశవ్యాప్తంగా ఈ పండుగను వివిధ రీతుల్లో జరుపుకుంటారని తెలిపారు..పూజా విధానాలు, ఆచారాలు ప్రాంతానికో రీతిలో మారినా, భక్తి, ఆనందం, ఉత్సాహం మాత్రం అందరిలో ఒకేలా కనిపిస్తాయని అన్నారు.పట్టణ పుర వీధులలో శ్రీ కృష్ణుడు వేశాధారణలోయాదవ సంఘకుటుంబ సభ్యులుఅధిక సంఖ్యలోపాల్గొన్నిపట్టణ పురావీధులలో ఊరేగింపుగా వెళ్ళిశ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టత గురించి చాటి చెప్పారు.

పూర్వ విద్యార్థుల చేయూత

విశాలాంధ్ర-రామసముద్రం : మండలంలోని అరికెల జిల్లా పరిషత్ హై స్కూల్ కు పూర్వ విద్యార్థులు ప్యూరిఫైడు వాటర్ ఫిల్టర్ ఉచితంగా ఇచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చలపతి తెలిపారు.2005 -2006 బ్యాచ్ విద్యార్థిని విధార్తులు అందరు కలిసి పాఠశాలకు రూ.100000 విలువ చేసే 200 లీటర్లు పూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ అలాగే స్పోర్ట్స్ మెటీరియల్ అందించినట్లు పేర్కొన్నారు.తాము చది విన పాఠశాలను గుర్తుపెట్టుకుని చేయూత నివ్వడం అభినందనీ యమని తెలిపారు కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ భువనేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి - ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరసింహులు

విశాలాంధ్ర-పీలేరు: ఆటో కార్మికులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి నరసింహులు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఆటో కార్మికులతో ఆయన సమావేశం అయ్యారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ బ్రతుకు జీవుడా అని ఆటోనే నమ్ముకొని జీవిస్తున్న ఆటో డ్రైవర్ల కార్మికులకు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారికి తక్షణమే వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు. ఈ ఆటో యూనియన్ కార్మికులు లాలు రమణ వసీం ముబారక్ శ్రీనగర్ రెడ్డి బిసి రాయుడు బావాజీ సయ్యద్ బాషా కిరణ్ రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందుకోవడం ఆనందంగా ఉంది

విశాలాంధ్ర-రాయచోటి:మండల తహసిల్దార్ నరసింహ కుమార్ రాయచోటి మండల ప్రజలకు చేసిన విశిష్ట సేవలను గుర్తించి 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విశిష్ట సేవ పత్రాన్ని శుక్రవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతులు మీదుగా అందుకున్నట్లు తాహాసిల్దార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సేవలను గుర్తించి పత్రాన్ని అందించిన జిల్లా కలెక్టర్ కు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ విశిష్ట సేవా పత్రం రావడానికి సహకరించిన అన్నమయ్య జిల్లా అధికారులకు, పౌరులకు, మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. ఈ సేవాపత్రం నా బాధ్యతలను మరింత పెంచిందని అన్నారు.

రహదారిపై రోడ్డు ప్రమాదం

తృటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలం పరిధిలో ఉన్నరేకలకుంట పంచాయతీలోని వాంపల్లి చెరువు వద్ద సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వాంపల్లి చెరువు వద్ద బైక్ పై వెళుతున్న వ్యక్తి రోడ్డును దాటుకునే క్రమంలో బద్వేలు వైపు వెళుతున్న కారును ఢీకొట్టడం జరిగింది. బైక్ పై వెళు తున్న వ్యక్తిని కారు తగలకుండా తప్పించే ప్రయత్నంలో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బైకు ముందు భాగము పూర్తిగా దెబ్బతినగా కారు కుడివైపు ముందు భాగం కొంచెం దెబ్బతింది అయితే అదృష్టవశాత్తు ఇరువురికి ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బైక్ పై వెళ్తున్న వ్యక్తి మైదుకూరు దగ్గర ఉన్నటువంటి కేషాపురం కాగా కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు ప్రొద్దుటూరు కు చెందిన వ్యక్తులుగా గుర్తింపు సమాచారం. అయితే స్థానిక ప్రజలు అక్కడక్కడ హెచ్చరిక బోర్డు లేకపోవడంతో చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం నేషనల్ హైవే పనులు జరుగుతుండడంతో వన్ బై రోడ్డు కావడం ఇటు రేకలకుంట ఆటు మల్లేపల్లి రోడ్డు పనులు వల్లనే జరుగుతున్నాయన్నారు ప్రజలు ఆరోపిస్తున్నారు.

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర - మైదుకూరు : 79వ స్వాతంత్ర దినోత్సవము పునస్కరించుకొని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు శనివారం మైదుకూరు పట్టణములోని పాత మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహము వరకు తిరంగ ర్యాలీ చేపట్టడం జరిగినది.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ఎంతో మంది స్వతంత్ర సమర యోధులు వారి ప్రాణాలు త్యాగాలు చేశారు. వారి యొక్క త్యాగాలను స్మరించుకొంటూ మరియు ఆపరేషన్ సింధూరు విజయవంతం సందర్భముగా ప్రతి ఒక్కరూ వారి ఇంటి మీద జండా ఎగుర వేసి దేశ ఐక్యతను చాటుతూ త్రివిధ ధలాలకు మద్ధతుగా దేశ భక్తితో తిరంగ ర్యాలీ కార్యక్రమం చెపట్టడం జరిగింది.ఈ కార్య క్రమములో మైదుకూరు పుర ప్రజలు, బాల శివ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు , బాలశివ డిగ్రీ కళాశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, కడప జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మాచనూరు సుబ్బారాయుడు, మైదుకూరు అర్బన్ మండల ప్రెసిడెంట్ దేవేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురప్ప,రామ కృష్ణ ,కిశోర్,నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న పాలకులు

సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేద్దాం

కలకడ బస్టాండ్ వద్ద గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర - పీలేరు: ప్రజాస్వామ్యాన్ని పాలకులు అపహాస్యం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ విమర్శించారు. శనివారం స్థానిక కలకడ బస్టాండ్ వద్ద సీపీఐ నాయకులు రాష్ట్ర మహసభల గోడ పత్రికలు విడుదల చేశారు ఈ సందర్భంగా సాంబశివ,టి.ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని, ఎన్నికలలో ప్రజలు ఎవరి ఓటు వారు వేసుకునే పరిస్థితి లేకుండా చేస్తున్నారని, బతికున్న వారి ఓట్లను ఓటర్ల జాబితాలో తొలగించేందుకు శ్రీకారం చుడుతున్నారని, ప్రధాని నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా లు ఎలక్షన్ కమీషన్ తో కుమ్మక్కై బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో అర్హులైన వారి 65 లక్షల ఓట్లు తొలగించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన పార్లమెంటు స్థానాల ఎన్నికలలో బిజెపి 30 నుండి 40 వరకు అదనపు సీట్లు గెలవడానికి దొంగ ఓట్లే కారణమన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా దొంగ ఓట్లను రుజువు చేయడం జరిగిందన్నారు. దేశంలో దొంగ ఓట్ల ప్రచారం విస్తృతంగా జరుగుతున్నా, మన రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి నోరు మెదపడం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి లు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారని, అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యాన్ని పాత రేస్తారన్నారు.గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ ఉద్యమం, ప్రస్తుత రాజకీయ, సామాజిక సమస్యలపై చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2014 ఎన్నికల్లో నరేంద్ర మోడీ యువతకు ఇచ్చిన హామీ సంవత్సరానికి కోటి ఉద్యోగాలు, విదేశీ బ్యాంకుల్లో నల్ల ధనం తీసుకువచ్చి ప్రజలకు పంచుతామన్న హామీల అమలు గాలికొదిలేశారన్నారు. మోదీ 11సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లోను విఫలం చెందారని కేవలం అదానీ, అంబానీలకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడంలో సఫలం అయ్యారన్నారు. దేశంలో 1శాతం ఉన్న బడాబాబుల చేతుల్లో 40శాతం సంపద ఉందని, 50శాతం ఉన్న ప్రజల వద్ద మాత్రం 3శాతం సంపద మాత్రమే ఉందన్నారు. కార్పొరేట్లకు మోదీ ఊడిగం చేయడం తప్ప దేశ ప్రజలకు చేసేందేమీ లేదన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి లౌకిక రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేయడం, మనుస్మృతి విధానాలతో పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు.దేశంలో అనేక కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉన్నారంటే కేవలం బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగతోనే అని తెలిపారు. మోదీ, బాబు డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని,రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం చేసిందేమీ లేదనీ విమర్శించారు. గత ప్రభుత్వ మద్యం కుంభకోణంలో అక్రమార్కులు దోపిడీ చేసిన డబ్బులు రికవరీ చేయాలన్నారు. విద్యుత్ చార్జీల తగ్గింపు కోసం, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, నాడు జగన్, ఆదాని చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహయ కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముభారక్, ఏఐటీయూసీ కలకడ మండల నాయకులు మహబూబ్ వలి, సూరజ్, మున్నా, ఇర్ఫాన్,బాబూ ఖాన్, ఆన్సర్ భాషా, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రుక్మిణి శ్రీకృష్ణుల కల్యాణోత్సవం

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధి అనంతగిరి క్షేత్రం శ్రీకృష్ణ గీత మందిరమున శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని తెల్లవారుజామునండి ఆలయ ధర్మకర్త యానకి పెంచలయ్య ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు, అలాగే శ్రీ కృష్ణ అష్టమి పురస్కరించుకొని రుక్మిణి శ్రీకృష్ణుని కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు, స్వామివారి కల్యాణంలో పలువురు భక్తాదులందరూ పాల్గొని కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించారు, అనంతరం కళ్యాణం లో పాల్గొన్న పలువురికి అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, పట్టణ పరిసర ప్రాంత ప్రజలు పలువురు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కడప : శ్రీ కృష్ణుడు వేషధారణలో ఎం.తరుణ్ కుమార్ రాజు.సాయి విజ్ఞాన్ స్కూల్,3వ తరగతి

ఒక వ్యక్తికి ఒకే ఓటు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి ఎలక్షన్ కమిషన్ ను డిమాండ్ చేశారు.ఏఐసిసి మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసుకుంటూ అంబేద్కర్ సర్కిల్ వరకు వెళ్లి అక్కడ మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమం చాలా గొప్ప ఈ కార్యక్రమాన్ని భారత దేశ ప్రజలందరూ స్వాగతించాలని ప్రతి ఒక్క మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండాలని అంతేకాకుండా రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రతి పౌరునికి ఒక్క ఓటు మాత్రమే ఉండే విధంగా చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్,కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, జమ్మలమడుగు నియోజ కవర్గ ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి , ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఇర్ఫాన్ , రాష్ట్రకాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అలీ ఖాన్

కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీలు సులోచనమ్మ, ఏకాదశి రెడ్డి , క్రిస్టియన్ మైనార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు సంధ్య కాంత రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీలు మైనుద్దీన్, కమల్ భాష, కడప నగరం డివిజన్ ఇన్చార్జులు హరి ప్రసాద్, ముబారక్ భాషా, నీలం గఫార్, అమీద్, అమిద్ అలీ, సిద్దిక్ ,హుస్సేన్ భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌తో లక్ష్మిరెడ్డి భేటీ

- పుత్తాకు యువగళం పాదయాత్ర పుస్తకం అందజేసిన మంత్రి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. ఉండవల్లి లోని నివాసంలో మంత్రిని లక్ష్మిరెడ్డి మర్యా దపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సంద ర్భంగా లోకేష్ యువగళం పాదయాత్ర పుస్త కాన్ని లక్ష్మీరెడ్డికి అందజేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టిడిపి అభ్యర్థి ఘన విజయం సాధించడంపై ఇరువురు నాయ కుల మధ్య విశ్లేషణ జరిగినట్లు సమాచారం. ఈ ఎన్నికలో వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం, ప్రజల్లో వచ్చిన మార్పుకు సం కేతంగా లక్ష్మీరెడ్డి మంత్రికి చెప్పినట్లు తెలిసి ంది. జిల్లాలో ప్రజల నుండిపార్టీకి లభిస్తున్న ఆదరణగా లోకేష్ వద్ద లక్ష్మిరెడ్డి వ్యాఖ్యానిం చినట్లు సమాచారం. యువత ఎదుగుదల, పార్టీ వ్యూహాలు, జిల్లాలో టీడిపిని మరింత బలోపేతం చేసే దిశగా పలు అంశాలపై ఇ రువురు మధ్య చర్చ జరిగినట్లు ఆ పార్టీ వ ర్గాల ద్వారా తెలిసింది. జిల్లా నేతల యో గక్షేమాలపై మంత్రి లోకేష్ యువనేత లక్ష్మిరె డ్డిని అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

కమనీయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణుడి కళ్యాణం

- కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయితీ అరవపల్లిలోని శ్రీ కృష్ణ గీతా మందిర ఆవరణంలో అశేష భక్తుల మధ్య కుర్ర మణి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుడి కల్యాణం కమనీయంగా జరిగింది. వేద పండితులు బండత్మకూరు శివ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పా లతో అలంకరించి వేదికపై ఆసీనులు గావిం చారు. ఈ కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఈ కల్యాణానికి అన్నమ య్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ ఉభయ దారులుగా భారతాల శ్రీధర్ బాబు యాదవ్, సుప్రియ దంపతులు, కుర్ర మురళీ కృష్ణ యాదవ్, వెంకట వాసవి దంపతులు ఉభ య దారులుగా వ్యవహరించారు. ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలను బిజెపి అన్నమ య్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కుమార్ దంపతులు అందజేశారు. ఈ కళ్యాణంలో చిన్నారులను తల్లి దండ్రులు చిన్ని కృషుని వేషధారణ చేసి కళ్యాణ వేదిక దగ్గరికి తీసుకు వచ్చారు. ముందుగా ఉదయం తాటి సుబ్బరాయుడు, లక్ష్మీదేవిల ఆధ్వర్యంలో

గోపూజ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అ నంతరం పెద్దఎత్తున అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. మధ్యా హ్నం భారతాల శ్రీధర్ బాబు యాదవ్, సుప్రి య దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి పుష్పాభిషేకం నిర్వహించారు. రాత్రి గ్రా మోత్సవం ఆర్ అండ్ బి బంగ్లా నుండి బస్టాండ్ కూడలి వరకు కోలాటాలు, డప్పు వాయిద్యాలు, బాణాసంచా నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు కయా కర్పూరం సమ ర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. గ్రామోత్సవంలో వెంకటేశ్వర స్వామి, అలివే లిమంగ, ఆంజనేయ స్వామి వేషధారణ లు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమ ంలో వైఎస్సార్సీపీ నాయకులు గడికోట వెంకటసుబ్బారెడ్డి, అరిగెల సౌమిత్రి, గుండు మల్లికార్జున రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, బయన బోయిన భాస్కర్ యాదవ్, ఆనాల మధు యాదవ్, మధు రాజు, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, పునగాని గుణ యాదవ్, పుత్త శంకర్, నాగేశ్వర్ రెడ్డి, ముమ్మడిశెట్టి సుధాకర్, ఉపసర్పంచ్ ఇబ్బు,తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి..
చిరు అందెల రవళి..

గోకులాష్టమిని పురస్కరించుకొని శనివారం సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలు పెద్దలు గోపాలుడు, గోపికల వేషాల్లో ఎంతగానో అలరించారు. కడప నగర పురవీధుల్లో దార్విశ్రీ వర్మ గోపిక వేషంలో ఆకట్టుకుంది. అంతేకాకుండా లయబద్ధంగా బుడిబుడినడకలతో నడయాడి ప్రజానీకాన్ని ఎంతగానో అలరించింది.

విశాలాంధ్ర-కడప

కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మండలంలోని కామనూరు నందు శ్రీ ప్రసన్న వేణుగోపాల స్వామి గోశాల నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సభ్యులు ఎమ్మెల్యే వరదకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వంకదార వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కాంగ్రేస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాలను సారం ఓట్ చోరీ ఆపాల ని 'ఒక వ్యక్తి ఒక ఓటు' అనే నినాదంతో డిసీసీ ప్రెసిడెంట్ విజయ జ్యోతి ఆధ్వర్యంలో కడప నగరంలోని కాం గ్రేస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ వరకు కొవ్వుతుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రొద్దుటూరు కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు కోలాట నృత్య ప్రదర్శన పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీ ప్రసన్న వేణు గోపాల మాధవ గోసంరక్షణ శాల కామనూ రు వారు శ్రీకృష్ణాష్టమి మహోత్సవాల సం ధర్భంగా గోశాలలో మహిళల కోలాట నృత్య ప్రదర్శణ పోటీలను నిర్వహించారు. ఈ పోట లలో శ్రీ వాసరవి క్లబ్ సిరిపురం ప్రొద్దుటూ రు వారి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న శ్రీ వాసవి కోలాట బృందం వారు పాల్గొని ప్ర ధమ బహుమతిగా రూ.12500 ప్రైజ్‌ను గెలుపొందారు. ఈ కోలాట ప్రదర్శణ గెలు పొందడానికి అద్భుత ప్రదర్శణ ప్రదర్శించి నటువంటి మహిళలకు ధన్యవాదాలు తెలి పారు. వాసవి కోలాట బృందం టీం లీడర్ రాజా వెంకట వరలక్ష్మి గారికి, కోలాటం మాష్టర్ శ్రీధర్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ క్యాబినేట్ సెక్రటరీ అనుముల వేణు గోపాల్, సిరిపురం వాసవి క్లబ్ ట్రెజరర్ జయం సురేష్, మేడా సుబ్బారావు, పవన్‌కు మార్, పాలాది స్వరూప్ పాల్గొన్నారు.



కక్కిరిసిన గండిక్షేత్రం

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మండ లం గండిక్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. శ్రా వణమాసం నాల్గో శనివారం కావడంతో స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలివ చ్చారు. శ్రావణమాసంలో మూడు, నాలుగు శనివారాలల్లో భక్తులు అత్యధిక సంఖ్యలో వస్తారు. అయితే ఈ దఫా ఐదో శనివారం కూడా వీరాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో నాల్గో శనివారం భక్తులు వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీ ర్చుకున్నారు. భక్తులు ఎలాంటి అసౌక ర్యాలకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధధికారులు తెలిపారు.

అంజన్న సన్నిధిలో బిటెక్ రవి దంపతులు

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మం డలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలోని గండిక్షేత్రంలో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి వారికి జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి, టిడిపి ఇన్ చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డిలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసో త్సవాలల్లో భాగంగా నాల్గవ శనివారం వీరాం జనేయస్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేశా రు. అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. దర్శనానంతరం బిటెక్ రవి దంపతులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజే శారు. ప్రజలందరూ సుఖశాంతులతో సిరిసం పదలతో తులతూగాలని, ఆపదల నుంచి వి ముక్తి కల్పించాలని వీరాంజనేయస్వామి వారి ని వేడుకున్నట్లు లతారెడ్డి, రవీంద్రనాథరెడ్డిలు ఈ సందర్భంగా వెల్లడించారు.

కృష్ణమందిరంలో..

పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకృష్ణమంది రంలో శనివారం టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహిం చారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిటెక్ రవి సతీమణి పులివెందుల జెడ్పీటీసీ లతారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వెంకన్న కళ్యాణం

- వేడుకగా ఊరేగింపు

విశాలాంధ్ర-సుండుపల్లె: భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవిల కళ్యాణాన్ని భక్తులు కన్నుల పండుగ నిర్వహించారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా అంగరంగ వైభవంగా మండలంలోని మార్చి రెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ చిన్నబీడికిలో వెలసిన కలియుగ దైవం శ్రీ రామ్ బాలాజీ ఆలయంలో ఉదయం 5 గంటల నుండి అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం వెంకన్న శ్రీదేవి భూదేవిలను పట్టు వస్త్రాలతో అలంకరించి ఉదయం 9 గంటలకు కళ్యాణ వేదికపై ఆసీనులను చేశారు. సాంప్రదాయబద్ధంగా స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని నిర్వహించారు. డప్పు వాయిద్యాలు వేదమంత్రాల నడుమ జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామ నలుమూలల నుండి భక్తులు హాజరయ్యారు. హాజరైన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుండి చిన్నబిడికి, వాయలడు

పల్లెల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు, చక్రాయపేట, సిద్ధవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం, బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి, కలకడ, కురబలకోట, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్, తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్

వివరాలకు: 99855 89444